# నవభూమి హైదరాబాద్

14 అక్టోబర్,2024 సోమవారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in




## తెలంగాణ సాధనకు 'అలయ్ బలయ్' స్ఫూర్తి



- రాజకీయాలతో సంబంధం లేకుండా దీన్ని నిర్వహిస్తుండటం అభినందనీయమని: సీఎం రేవంత్‌రెడ్డి
- తెలంగాణ సంస్కృతిని కాపాడేలా కృషి చేస్తున్న దత్తన్న
- తండ్రి వారసత్వంగా కుమార్తె నిర్వహించడం విశేషం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ సంస్కృతిని నలుదిశలా వ్యాపింపచేయడమే 'అలయ్ బలయ్' ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు అతిపెద్ద పండగ దసరా అని చెప్పారు. ఈ పర్వదినాన గుర్తొచ్చేది పాలపిట్ట, జమ్మిచెట్టు అన్నారు. 'అలయ్ బలయ్' అంటే గుర్తొచ్చేది బండారు దత్తాత్రేయ అని చెప్పారు. ఆయన నుంచి వారసత్వంగా తీసుకొని విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడానికి 'అలయ్ బలయ్' స్ఫూర్తిగా పనిచేసిందని చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా దీన్ని నిర్వహిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. దత్తాత్రేయ.. తెలంగాణ సంస్కృతిని కాపాడేలా కృషి చేస్తున్నారని కొనియాడారు.







## షేక్‌పేటలో రావణ దహన కార్యక్రమానికి తరలివచ్చిన జనం



**షేక్‌పేట-నవభూమి:** దసరా వేడుకలు శనివారం నగరవ్యాప్తంగా సందడిగా జరిగాయి. పలుచోట్ల రావణ దహన కార్యక్రమాలు నిర్వహించగా..వేలాది మంది జనం తరలివచ్చి తిలకించారు. శరన్నవరాత్రులు ముగియడంతో అమ్మవారి ప్రతిమలను నిమజ్జనం చేశారు. శోభాయాత్రలు నిర్వహించారు. షేక్‌పేటలో రావణ దహన కార్యక్రమానికి తరలివచ్చిన జనం ఆనంద పరవశులయ్యారు.

## చుడీదార్ వేసుకోవద్దని గొడవ

## భార్యను పొడిచి చంపిన భర్త

**నాగోలు- నవభూమి:** భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన సరూర్‌నగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా కొంజేడుకు చెందిన గుంజి వెంకటేశ్-సోనీ (32) దంపతులు..

కొత్తపేట సరస్వతీనగర్‌లో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. వెంకటేశ్ భవన నిర్మాణ మేస్త్రీగా, సోని ఇళ్లలో పని చేస్తోంది. కొంతకాలంగా భర్త..

భార్యను అనుమానిస్తుండటంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల సోనీ చుడీదార్ వేసుకోవడంతో భర్త మండిపడ్డాడు. ఆదివారం మధ్యాహ్నం ఓ ఇంట్లో పనికి వెళ్లిన భార్యను ఇంటికి తీసుకురాగా.. గొడవ జరగడంతో, ఆమె పంజాబీ డ్రెస్ చింపేశాడు.కూరగాయలు కోసే కత్తితో హత్య చేశాడు. వెంకటేశ్ చేతికి సైతం గాయాలయ్యాయి. పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. వెంకటేశ్ తన గాయాలను చూపుతూ భార్యే కత్తితో పొడుచుకొని చనిపోయిందని బుకాయించాడు. మృతురాలి వీపులో సైతం కత్తి పోట్లు ఉండటంతో, భర్త చేసిన హత్యేగా పోలీసులు నిర్ధారించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## మాసబ్ ట్యాంక్‌లో రక్తదాన శిబిరం









**హైదరాబాద్,ే అక్టోబర్ 13, నవభూమి ప్రతినిధి** రక్తదాన శిబిరం ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఖజా ఫంక్షన్ హాల్ వైభవంగా మాసబ్ ట్యాంక్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాంపల్లి శాసన సభ్యులు మహమ్మద్ మాజీద్ హుస్సేన్ హాజరయ్యారు ఈ రక్తదాన శిబిరాన్ని శాసనస భ్యులు మాజిద్ హుస్సేన్ ప్రారంభించారు ఈ శిబిరంలో 250 మంది రక్తదానం చేశారు

### 60వ వార్షికోత్సవ సందర్భంగా రామ లీల మైదాన్ గ్రౌండ్‌లో

# దసరా సమ్మేళన్







**హైదరాబాద్,ే అక్టోబర్ 13, నవభూమి ప్రతినిధి.** దసరా ఉత్సవాలను దసర సమ్మెను సమితి సమ్మేళన్ సమితి 60వ వార్షికోత్సవ సందర్భంగా రామ లీల మైదాన్ గ్రౌండ్ చింతల బస్తిలో నిర్వహిస్తున్నామని దసరా సమ్మేళన్ సమితి చైర్మన్, ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్ రావు చెప్పారు శనివారం నాడు చింతల బస్తిలో నిర్వహించిన కార్యక్రమానికి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సమ్మేళన సమితికి ఒక ప్రాముఖ్యత ఉందని గత 60 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ నేత మురళీధర్ రావు మాట్లాడుతూ హిందూ ముస్లింలు ఐక్యతతో ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు దసరా సమ్మేళనం సమితి అధ్యక్షుడు కోడూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి మనోహర్ బాబు కోశాధికారి సుధాకర్ ,సూరిల ను ఆయన అభినందించారు కాంగ్రెస్ నేత సురేందర్ యాదవ్ మాట్లాడుతూ మంచి కార్యక్రమాలకు ప్రజలు ఆదరిస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్ మెట్టు సాయి, గిరి, సయ్యద్ షఫీ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నేత దాసరి అంజయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ సీతలను ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు అభినందించారు లింగాల వెంకటేష్, సుధాకర్ ను ఎమ్మెల్సీ అభినందించారు ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలోమహేష్ కళాబృందం ఆలపించిన భక్తి గీతాలు పలువురిని విషయంగా ఆకట్టుకున్నాయి కోలాట బృందం ద్వారా ప్రజలను అలరింప చేశాయి రావణ దహన కార్యక్రమం వైభవంగా జరిగింది బాణసంచాలు పేలుస్తూ భక్తులను ఆకట్టుకున్నారు పోలీస్ లు భారీ బందోబస్తు నిర్వహించారు

# ప్రొఫెసర్ సాయిబాబాకు జోహార్లు

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూరి, అక్టోబర్ 13:(నవభూమి ప్రతినిధి)** ప్రొఫెసర్,హక్కుల నాయకుడు సాయిబాబా నిన్న నిమ్స్ లో చికిత్స పొందుతూ మరణించారు. వారికి ఆదివారం సిపిఐ జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలవేసినివాళులుఅర్పించారు.వారి మృతికి సంతాపం తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా పోలియో వల్ల 90 శాతం అంగవైకల్యంతో పేద కుటుంబంలో పుట్టి ప్రొఫెసర్ గా అయ్యారని,చదువుతున్న సమయంలోనే ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమలు చేసి రైతు కూలీ మహాసభలను,ఉద్యమాలను నడిపిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. 90 శాతం అంగవైకల్యం ఉన్నపటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపా చట్టం కింద అరెస్టు చేసి జైలు కు పంపించిందని,మనిషి సహకారం లేనిదే ఎలాంటి పనులు చేసుకోలేని వ్యక్తిని అండా సెల్ లో వేసి చిత్రహింసలు పెట్టారని,లిచివరికి కరోనా సమయంలో కరోనా సోకితే కుటుంబ సభ్యులు పంపిన మందులను తన తోటి ఖైదీలకు చనిపోతే ముగ్గురం చనిపోతాం లేకపోతే బతుకుతామని చెప్పి ఒక్కడికి సరిపోయే మందులను ముగ్గురికి పంచిన గొప్ప నేటితరం విప్లవకారుడు సాయిబాబా గారని అన్నారు. చివరికి సాయిబాబా గారిని నేరం ఒప్పుకోకపోతే మరణిస్తావు అని జైలు అధికారులు భయపెట్టినప్పటికీ భయపడకుండా నేను చావును నిరాకరిస్తున్న అంటూ కవిత్వం రాసి తనకు ప్రజలపై, పోరాటాల పై ఉన్న నిబద్ధతను తెలియచేటుందని అన్నారు.చివరికి ప్రభుత్వం సాయిబాబా గారిపై పెట్టిన కేసులో సాక్ష్యాలు నిరూపణ కాకపోవడం వల్ల సుప్రీం కోర్ట్ కేసును కొట్టివేసిందన్నారు. ఇలా ప్రభుత్వం తాను చెయ్యని నేరానికి నేరం మోపడం వల్ల అన్యాయంగా 9 సంవత్సరాలు జైలు జీవితం గడిపాడని,ఆ సమయంలో ఏర్పడిన గాయాలు,అనారోగ్య సమస్యల వల్లే వారు మరణించారని అన్నారు. ప్రభుత్వాలు సమస్యను పరిష్కరించకుండా ఉద్యమకారులను జైలులో వెయ్యడం,చంపి వెయ్యడం వల్ల లాభం లేదని,కావున సమస్యల పరిష్కారం కొరకు పనిచెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, జర్నలిస్ట్ వెంకట్, సిపిఐ నాయకులు ప్రభాకర్,సోమన్న, నారాయణ, దక్షిణమూర్తి, సుందర్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం

**హైదరాబాద్, అక్టోబర్ 13, నవభూమి ప్రతినిధి.** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, అలాగే ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్ మేఘాలయ గవర్నర్ విజయ్ శంకర్ రాజస్థాన్ గవర్నర్ హరిబౌ కిసన్ రావు కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్ను..అలయ్ బలయ్

**హైదరాబాద్, అక్టోబర్ 13, నవభూమి ప్రతినిధి** గత 19 ఏళ్ల నుంచి దసరా సందర్భంగా రాజకీయాలకు అతీతంగా గౌరవింపబడే బండారు దత్తాత్రేయఅలయ్ బలయ్ ను ఏర్పాటు చేస్తున్నారు..అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను అలయ్ బలయ్ ద్వారా దత్తాత్రేయ పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నారు..తెలంగాణ సంస్కృతి ని నలు దిశలా వ్యాపించడానికి , తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన ఆలస్యం అయినప్పుడు పొలిటికల్ జేఏసీ ఏర్పాటు కు అలయ్, బలయ్ స్ఫూర్తిగా ఉపయోగపడింది...ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ పార్టీ ల వారీగా కార్యక్రమాలు జరిగేవి...తెలంగాణ ఉద్యమ సాధనలో అన్ని వర్గాలు కార్యోన్ముఖులై అడుగు ముందుకు వేయడానికి అలయ్ బలయ్ ఒక కారణం..తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా.. దసరా అంటే పాలపిట్ట, జమ్మి చెట్టు గుర్తుకు వస్తాయి..అలయ్ బలయ్ అంటే గుర్తుకు వచ్చేది బండారు దత్తాత్రేయ...దత్తాత్రేయ వారసురాలిగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బండారు విజయలక్ష్మికి అభినందనలు బండారు విజయలక్ష్మి దిగ్విజయంగా నిర్వహిస్తారన్న విశ్వాసం నాకుంది.. మా ప్రభుత్వం, పార్టీ పెద్దలంతా అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తెలంగాణ సంప్రదాయాలు కాపాడుకోవడం మన బాధ్యత చెప్పాం.. మేం అంతా ఒక్కటే అన్న సందేశాన్ని అలయ్ బలయ్ ద్వారా నాయకులు ఇచ్చారు..

# అమ్మవారిని దర్శించుకున్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13:( నవభూమిప్రతినిధి)** గాజులరామరంపరిధిలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి బాచుపల్లి కార్పొరేటర్ సుబ్బారావుతదితరబిజెపినాయకులుగాజులరామారం డివిజన్ హెచ్ ఏ ఎల్ కాలనీ చిన్న చౌదరి గృహప్రవేశంలో పాల్గొన్న బిజెపి నాయకులుగాజులరామారం డివిజన్ హెచ్ ఏ ఎల్ కాలనీ చిన్న చౌదరి గృహప్రవేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి





## దసరా సందర్భంగా ముఖ్యమంత్రి స్వగ్రామంలో పలు

# అభివృద్ధి కార్యక్రమాలు









**హైదరాబాద్, అక్టోబర్ 12, నవభూమి ప్రతినిధి.** దసరా పండుగ శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి కొండారెడ్డిపల్లికి చేరుకున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం లభించింది. డప్పు దరువులు, కోలాటాలు, పూల జల్లులతో గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన మోడల్ గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ భవనం ఎదుట మామిడి మొక్కను నాటారు.రూ. 55 లక్షలు వెచ్చించి అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన మోడల్ గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు.రూ. 18 లక్షల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు.రూ.18 కోట్లతో చేపట్టే భూగర్భ మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణం, మురుగునీటి శుద్ధి కేంద్రం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రూ. 64 లక్షలతో అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, ప్రధాన రహదారి గుండా విద్యుత్ దీపాలంకరణ పనులకు శంకుస్థాపన చేశారు.రూ. 32 లక్షల వ్యయంతో చిల్డ్రన్స్ పార్క్, వ్యాయామ

# కుత్బుల్లాపూర్ గ్రామంలో దసరా వేడుకలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 :(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, విజయదశమి సందర్భంగా, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు,ఆ తదుపరి శ్రీ రావణ దహన కాండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, పెద్దలు,శ్రీ కె.యం.ప్రతాప్ యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్ విచ్చేశారు.ఉత్సవ కార్యక్రమంలో భాగంగా: శాంతికి జీవనంగా తెల్ల పావురాలను ఎగరవేశారు, ఓం జెండా ఆవిష్కరణ,జమ్మి చెట్టు పూజ, బాణాసంచా అనంతరం శ్రీ రావణ దహన కార్యక్రమాన్ని పెద్దలు కేం ప్రతాప్ గారి చేతుల మీదుగా గావించారు.అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి దర్శనం, ఆ తదుపరి అలై బలై.ఈ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్ , విశాల్ శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు.కుత్బుల్లాపూర్ గ్రామంలో చుట్టుప్రక్కల కాలనీలలో,బస్తీలలో ప్రైవేట్ వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్లు డాక్టర్ రామచందర్, డాక్టర్ సురేష్, డాక్టర్ స్వాతి రెడ్డి, డాక్టర్ విశాల్, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ విజయ్ ప్రేమ్, ఫార్మసిస్ట్ వెంకటరెడ్డి మరియు ప్రైవేట్ విద్యా సంస్థలను నెలకొల్పి నాణ్యమైన విద్యను అందిస్తున్న స్కూల్ కరెస్పాండెంట్లను వారి యొక్క సేవలను గుర్తిస్తూ జగత్ గౌడ్, మంథని పద్మ, చింతల మానస్ యాదవ్ లను శాలువా మెమెంటో తో సత్కరించారు ప్రతాప్ గ్రామ పెద్దలను,చుట్టుపక్కల కాలనీలా,బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఠాకూర్ రాజేందర్ సింగ్,చెరుకుపల్లి శివారెడ్డి, ఉల్ఫీ సత్తయ్య,గొరిగే సత్తయ్య,వడ్ల శ్రీరాములు,కృష్ణ,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కమిటీకి శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారుఫఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించేలా ఆ దుర్గా మాత ఆశీర్వదించాలని ప్రార్థించారు. చెడు పై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని చెడు పై పోరాడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కేటిఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్,అక్రోబర్ 13:(నవభూమి ప్రతినిధి)** పండుగ పురస్కరించుకుని ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కేటిఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజ్ తదితరులు.



### సింగరేణి మైనింగ్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను

# పరిశీలించిన డిప్యూటీ సీఎం









**హైదరాబాద్,ే అక్టోబర్ 12, నవభూమి ప్రతినిధి.** సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావునగర్ రోడ్ నెంబర్ 6లో సింగరేణి మైనింగ్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2005 సంవత్సరం నుంచి 2021 వరకు ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లో నిర్వహించిన బ్లాస్టింగ్ ప్రభావం వల్ల దెబ్బతిన్న షేక్ ఖాసింబి, బత్తుల లక్ష్మి, కురునెల్లి రవికుమార్ ఇండ్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.బ్లాస్టింగ్‌ల వల్ల పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లలో వర్షం వచ్చినప్పుడు ఉండటానికి భయమేస్తుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఆవేదన వ్యక్తం చేసుకున్న కాలనీవాసులు ఈ సమస్యను పరిష్కరించాలని రోడ్డు పైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేసిన గత పది సంవత్సరాల పాలనలో గత పాలకులు ఎవరు పట్టించుకోలేదని వాపోయిన కాలనీవాసులు.వెంగళరావు నగర్ కాలనీలో దెబ్బతిన్న ఇండ్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని సింగరేణి సిఎండి ఎం బలరామ్ ను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి సంస్థకు చెందిన సీనియర్ అధికారులు ఇంజనీర్లతో ఒక కమిటీ వేసి దెబ్బతిన్న ఇండ్లను సర్వే చేయించి వాటి మరమ్మత్తులకు అంచనా వేయించి పారదర్శకంగా ఓపెన్ టెండర్ పిలిచి పనులు చేయించాలని సింగరేణి సిఎండి ని ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి కాలరీస్ నిధులతో నిర్వహించే అభివృద్ధి పనులు చేసే కాంట్రాక్టర్ల ఏజెన్సీల పేర్లు, వారి కాంటాక్ట్ మొబైల్ నెంబర్ ను ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిస్ ప్లే చేయాలని సింగరేణి సీఎండి ని ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని, అవసరమైతే కేసులు పెట్టి అరెస్టులు చేయించాలని సింగరేణి సిఎండి ని ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్లు ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లతో వాటి నిర్వహణకు సంబంధించి తప్పనిసరిగా అగ్రిమెంట్ చేసుకోవాలని సింగరేణి అధికారులకు సూచించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయా గ్రామాల్లో సింగరేణి కాలరీస్ సంస్థ నిధులతో ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్యూరి ఫైడ్ ప్లాంట్ల నిర్వహణకు ఔట్సోర్సింగ్ ద్వారా వర్కర్లను నియమించుకొని మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### దసరాపండుగ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసి

# శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10: (నవభూమి ప్రతినిధి)** దసరాపండుగ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఆగమ్ పాండు ముదిరాజ్ కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ బైరి శివ కుమార్ గౌడ్,జిల్లా ఫిషెర్మన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ మైనారిటీ సెల్ ఛైర్మన్ జలీల్ ఖాన్,కుత్బుల్లాపూర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందర్ నాయక్,131 డివిజన్ అధ్యక్షులు రాధాకృష్ణ, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాకింది సురేశ్,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిరా,మాజీ వార్డ్ సభ్యులు రశీద్ బేగ్,లాల్ మహమ్మద్, దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు అర్కల విజయ్ గౌడ్,జక్కుల మల్లేశ్,పరశురాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.







# నిరంకుశ మతోన్మాద పాలన వల్లే ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం

## సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ సంతాపం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13: (నవభూమి ప్రతినిధి)** మానవహక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మేధావి సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయి బాబానుపదేళ్లు తప్పుడుఅభియోగాలపై జైల్లో నిర్బంధించిన నిరంకుశ మతోన్మాద బీజేపీ పాలనవల్లే ఆయన అకాల మరణం చెందాడని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ పేర్కొన్నది .అక్టోబర్ 12న హైదరాబాద్ నిమ్స్ లో తుది శ్వాస విడిచిన ప్రొఫెసర్ సాయిబాబా కు విప్లవ జోహార్లు అర్పిస్తూ ఆయన మరణం భావి భారత్ కు తీరని లోటని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్. అన్నారు సంపూర్ణ వికలాంగుడైన సాయి బాబా ను మతోన్మాద బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాటు నిర్బంధించిందని ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన కనీస మానవీయతను మోడీ ప్రభుత్వం చూపించలేదన్నారు తర్వాత నిర్దోషి అని తీర్పు వచ్చిందన్నారు.ఆయన చావుకు మోడీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. నిరపరాధిగా చివరకు న్యాయస్థానం తీర్పు ద్వారా విడుదలైనప్పటికీఅప్పటికే ఆయన ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని దేశంలో ప్రజలందరూ సమాన హక్కులు పొందాలని మానవ హక్కులు కాపాడాలని మతోన్మాదానికి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మాట్లాడిన ప్రొఫెసర్ సాయిబాబాను ఉగ్రవాదిగా చిత్రీకరించి నానా చిత్రహింసలకు గురిచేసి సరైన వైద్యం అందించక ప్రభుత్వం సాయిబాబా గారి ప్రాణాలను హరించిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, అంజయ్య సత్యం, స్వాతి దేవదానం, జాకీర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# రావుల శేషగిరిని కలిసిన బాలయ్య బస్తీ వాసులు



**నవభూమి/కుత్బుల్లాపూర్** బాలయ్య నగర్ బస్తి వాసులు మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గారినిలి కలిసి దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది,

# ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ఆశీర్వాదం పొందిన కిరణ్ కుమార్

**కాప్రా, అక్టోబర్ 13,(నవభూమి న్యూస్):** ఎం ఎల్ సి., ప్రొఫెసర్ ఆచార్య ఎం.కోదండరాం ని ఆదివారం వారి నివాసంలో కలసి దసరా పండుగ సందర్భగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జె. ఏ. సి. నాయకుడు దొమ్మటి కిరణ్ కుమార్ రావు. అనంతరం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గత పది సంవత్సరాల క్రితం అలుపెరుగని పోరాటం అంటే అంటూ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అన్ని జిల్లాల్లో టీజేఏసీ నిరాహార దీక్షలు, రోడ్లు బ్లాకులు మొదలైన వివిధ రూపాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వానికి ఒత్తిడి పెంచేలా నిరసనలు చేపట్టి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న టిజెఎసి అని గుర్తుచేసుకున్నారు.అలాగే తన జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ఆశీర్వాదం తీసుకున్నారు.



## అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారానే

# సమసమాజ నిర్మాణం

### సీనియర్ జర్నలిస్టు ఆసశ్రీరాములు














**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 13 :** అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారానే సమ సమాజ నిర్మాణం జరుగుతుందని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు చెప్పారు. ఆదివారం లోతుకుంటలో అంబేద్కర్ విగ్రహానికి 84వ వారం నానమాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ ఆలోచన విధానం కృషి అడుగడుగున ఉందని ఆయన ఆలోచన విధానం ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో లోతుకుంట నాన్న మాల నిర్వహణ కమిటీ సభ్యులు పురం కన్నయ్య చార్లెస్ లో పాల్గొన్నారు.బొల్లారంలో కంటోన్మెంట్ బొల్లారం సాధన మందిర్ చౌరస్తా బొల్లా రంలో బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ప్రతిరోజూ జ్ఞానమాల వేస్తున్న తెలంగాణ అంబేద్కర్ యువజన సం ఘం వారికి జై భీమ్ లు తెలిపారు.అది వారం ముఖ్య అధితులుగా సి.యల్. యాదగిరి, ప్రధానకార్యదర్శి,ఉపాధ్యక్షులు,కే.డి.రమేష్ లు హాజరై అంబెద్కర్ ఆలోచనవిధానం గురి%శీ%చి అనేక విషయాలు మాట్లాడినారు.ప్రతి ఆదివా రం మన( అంబేద్కర్ )టెంపుల్ కు వచ్చి జ్ఞానం పొందాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమా%శీ%లో కే.రవి కుమార్, అశోక్, ఉదయ్,శుశిల్,చందు,తదితరులు హాజ రై అంబేద్కర్ గారికి జోహార్లు అర్పించి నారు ఆనంద్ బాగ్ చౌరస్తా మల్కాజిగిరిలో 162 వారం..మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో 162 వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని దుర్గాప్రసాద్ మరియు రాజయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన మాల వేసి నివాళి అర్పించారు కౌకూర్‌లో .. మచ్చ బొల్లారం 133 డివిజన్. కౌకూర్ గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ జ్ఞానమాల నిర్వహణ కమిటీ చైర్మన్ ఆస శ్రీరాములు సూచన మేరకు. జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 38వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ మహిళా నాయకురాలు శ్రీమతి హెచ్ మంగా. జి నాగమణి. మహనీయులకు పూలమాలలు వేగా సీనియర్అంబేద్కరిస్ట్ డిఎం శ్యామ్ రావు.( జే.బీ.ఎస్) ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల నరసింహ. కోశాధికారి బొగ్గుల రవీంద్రనాథ్. మేకల రమేష్. తుమ్మల నర్సింగరావు. పిఎస్ దత్త స్వరూప్. మొదలగు వారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు.ఓల్డ్ ఆల్వాల్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ %డ% గద్దర్ అభిమానుల సంఘాల ఆధ్వర్యంలో దళితరత్న గంపల రాజయ్య గారి ఆధ్వర్యంలో 69 వారాలుగా జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అంబేద్కర్ యువజన సంఘం తరపున ప్రత్యేక జై భీమ్ అభినందనలు తెలుపుచున్నాము.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పాత అల్వాల్ హనుమాన్ వ్యాయామ శాల ఇంచార్జ్ కె .రవి గౌడ్ మరియు వారి మిత్ర బృందానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తరపున ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు . ఈకార్యక్రమంలో సభా అధ్యక్షులు దళితరత్న జి .రాజయ్య ,సి ఏ ల్ .కృష్ణ, కె .రవి గౌడ్ మాట్లాడుతూ ఆ యొక్క మహనీయులు చేసినటువంటి ఎన్నో సేవల గురించి వారు వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కోశాధికారి డప్పు ఆనంద్, జాయింట్ సెక్రటరీ ఆర్.బాలరాజ్, ఎం.సురేష్, కే.పి.రామచందర్, సెక్రటరీ రామకృష్ణ, ఐలయ్య, కె .శ్రీనివాస్,దళిత విమోచన శక్తి అధ్యక్షుడు మూర్తి , దేవదాస్ లు పాల్గొన్నారు యాప్రాల్‌లో ఆదివారము ఉదయము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో యాప్రాల్ అంబేద్కర్ విగ్రహానికి 37 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతముగా సాగింది ఈ కార్యక్రమములో అడ్వైజర్లు స్టీరింగ్ కమిటీ సభ్యులు వై నర్సింగ్ రావు బి కృష్ణ ఆలూరి రామచందర్, అధ్యక్షులు చిర్రా మహేష్ కుమార్, క్యాషియర్ కే బాలయ్య, సీనియర్ సభ్యులు సూర్య కుమార్, గాలం కృష్ణ, డాక్టర్ శివరామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు గోకుల్ కుమార్,నాగేశ్వరరావు, జే జే నగర్ చార్లెస్, మిగతా సభ్యులు రాము, బుచ్చి, మునగవారు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారికి సంఘము తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాము.



# శత్రు నాశనం, విజయ ప్రాప్తిని కలిగించేది షమీ (జెమ్మి) వృక్షం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్








**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(నవభూమి ప్రతినిధి)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని 131 - కుత్బుల్లాపూర్ డివిజన్మాణిక్య నగర్ కాలనీలో నిర్వహించిన దసరా జమ్మి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గారు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జమ్మి చెట్టుకు వేద పండితులు శ్రీరంగం శ్రీనివాసుల మంత్రోచ్చారణ ద్వారా పూజ చేసి, కాలనీ వాసులతో కలిసి విజయదశమి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు స్థానికులకు అలాయ్ బలయ్ కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ పురాణాల ప్రకారం శత్రు నాశనం, విజయ ప్రాప్తిని కలిగించే దేవతా వృక్షం శమీచెట్టు అన్నారు. అంతేకాక ఔషద గుణాలు కలిగిన శమీ చెట్టు గాలి మన ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, మాణిక్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, ఉపాధ్యక్షులు జగ్గం మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రాజేష్, జనరల్ సెక్రటరీ ప్రవీణ్, నాగరాజు, టెంపుల్ కమిటీ సురేష్, బాల్ రాజ్, రఘునాథ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, అడ్వైజర్ ఇంద్రాసేనా రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, బీమప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాన్‌సర్జికల్ నొప్పి చికిత్సడ్రగ్

# ఫ్రీ పెయిన్ ఫ్రీ సర్జరీ ఫ్రీ




**ఖైరతాబాద్ అక్టోబరు 11 (నవభూమి ప్రతినిది)** భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధి చెందిన %ు% విశ్వసనీయ నొప్పి నిపుణులనేను నొప్పి లేకుండా ఉన్నాను అని నేను నమ్మలేకపోతున్నాను! ఏ సీల్ గాయం రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ . ఆర్ ఎఫ్ ఏ) మరియు ప్లాస్మా థెరపీతో చికిత్స చేయబడిందిడా. సుధీర్ దారాప్లాస్మా థెరపీ వ్యవస్థాపకుడు, ఎపియోన్ డాక్టర్. మినల్ చంద్ర ఏపీఓన్సహ వ్యవస్థాపకుడు మేము భారతదేశంలో ప్లాస్మా థెరపీని పరిచయం చేసాము మరియు ఇప్పుడు మేము నొప్పి లేని జీవితాన్ని పరిచయం చేస్తున్నాముఎప్లోన్, ఇన్నోవేటివ్ పెయిన్ మేనేజ్‌మెంట్‌లో మార్గదర్శకుడు. 10 సంవత్సరాల నైపుణ్యం మరియు తాదాత్మ్యంతో విప్లవాత్మక నొప్పి నివారణ. జీవితాలను మార్చడం, ఒక సమయంలో ఒక రోగి.30 నిమిషాల ప్రక్రియభీమా మద్దతుశస్త్రచికిత్స అవసరం లేదు50,000ం రోగులు చికిత్స పొందారుమీరు నొప్పితో బాధపడుతున్నారా మరియు శస్త్రచికిత్స చేయని చికిత్స ఎంపికలను కోరుతున్నారా? మేము మీకు రక్షణ కల్పించాము ఈరోజు అపాయింట్‌మెంట్ కోసం కాల్ చేయండి 875-875-875-1నేను 5 సంవత్సరాలు మోకాలి నొప్పితో బాధపడ్డాను. శస్త్రచికిత్స మాత్రమే నా ఎంపిక అని వైద్యులు చెప్పారు. కానీ ఎపియోన్ శస్త్రచికిత్స లేకుండా నాకు సహాయం చేసింది! ఇప్పుడు నేను పనికి తిరిగి వచ్చాను. ధన్యవాదాలు! కమలా రెడ్డి, 54 సంవత్సరాలు, ఉపాధ్యాయుడు ఈ పి ఓ న్ ఈ: నొప్పి నివారణకు మీ ఏకైక పరిష్కారం ఎపియోన్ సెంటర్ ఫర్ పెయిన్ రిలీఫ్‌లో, మేము మీ వెనుక ఉన్నాము. చికిత్సపై నిర్ణయం తీసుకోవడం, ప్రత్యేకించి శస్త్రచికిత్స లేకుండా నొప్పిని నిర్వహించడం గురించి, అధిక అనుభూతిని కలిగిస్తుంది. మీ సౌలభ్యం మరియు విశ్వాసం మాప్రధానప్రాధాన్యతలు.మేమంతా మీ కోసం రూపొందించిన వ్యక్తిగతీకరించిన సంరక్షణకు సంబంధించినది. మీకు సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందుతుందని నిర్ధారించుకోవడానికి మా బృందం ఇక్కడ ఉంది. నాన్-శస్త్ర చికిత్స ఎంపికలు నొప్పిని తగ్గించడంలో మరియు మీరు ఇష్టపడే పనిని తిరిగి పొందడంలో ఎలా అద్భుతాలు సృష్టిస్తాయో మేము చూశాము. చెన్నై 099624 13413బెంగళూరు06361 229911 దిల్సుక్‌నగర్, %ష్ట్రఎవతీఋఘ్మిం 095020 20251??????% నొప్పి ఉపశమనం దాటి కేంద్రం నిరంతర ఉచిత వైద్య శిబిరాలు అభినంధనీయం వైద్య శిబిరాల నిర్వహకురాలు శీలం అభిజ్ఞని సన్మానించిన ఫ్టీపీసీ ఇండియా నేషనల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు 2024వైద్యం ఖరీదైన ప్రస్తత కాలంలో అన్ని వర్గాలకూ, పలు రకాల ఉచిత వైద్య పరీక్షలను నిరంతరం నిర్వహించడం అభినంద నీయమ ఇండియా నేషనల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు 2024 తెలిపింది. %ఖీూజ% ఆధ్వర్యం లో హైదరాబాద్‌లో శనివారం హెల్త్ ఈజ్ వెల్త్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ పేదలకు, మధ్యతరగతి వారికి వైద్య సేవలను అందించడం లో ముఖ్యపాత్ర పోషిస్తున్న ప్రముఖ ఉచిత వైద్య శిబిరాల నిర్వహకురాలు శీలం అభిజ్ఞని సన్మానించిన ఫ్టీపీసీ ఇండియా నేషనల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు 2024ప్రతినిధులు శాలువాతో సన్మానించి, ఆమెకు మెమెంటోను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యాపారమయమైన నేటి ఆధునీకాలంలో లాభపేక్ష లేకుండా కేవలం వైద్య సేవలను దృష్టిలో పెట్టుకుని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం పట్ల శీలం అభిజ్ఞను వారు అభినంధించారు. వివిధ కార్పొరేట్ ఆస్పత్రుల సహాయంతో అవసరమైన ప్రాంతాలను గుర్తించి, పేద,మధ్యతరగతి వారికి ఉపయోగ పడేలా వివిధ రకాల ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నా రన్నారు .అనంతరం శీలం అభిజ్ఞ మాట్లాడుతూ వైద్య శిబిరాలను నామమాత్రంగా నిర్వహించ కుండా అవసరమైన ప్రజలకు, అందుకు వీలైన ప్రాంతాలను గుర్తించడంతో పాటు, ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకుని మధుమేహం, పన్ను, కన్ను, నరాల బలహీన, జుట్టు ,న్యూట్రీషన్ ఇలాఆయా స్పెషలిస్టులతో ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామని వివరించారు. వైద్యులకు, పేషంట్లకు మధ్య సంధాన కర్తగా, వ్యవహారిస్తూ ప్రజలకు కావాల్సిన వైద్యసేవలను అందేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానని శీలం అభిజ్ఞ వివరించారు.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో దసరా పండుగ

- దేవాలయంలోదసరా పండుగ సంబరాల్లో భక్తి గీతాలు, జానపద గేయాలు, నృత్యాలతో
- రజిత ఆర్కెస్ట్రా కళాబృందంచే కళాజాత ప్రదర్శన

**హైదరాబాద్, అక్టోబర్, 13 నవభూమి, ప్రతినిధి** భక్తి గీతాలు భజన గీతాలు జానపద గేయాలు నృత్యాలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరా పండుగ సంబరాల ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం బతుకమ్మ బాయి,గాంధీ బొమ్మ రోడ్ చాత్రినాక హైదరాబాద్. ఆలయంలో దసరా పండుగ సంబరాల ఉత్సవాలను రజిత ఆర్కెస్ట్రా కళాబృందం చే భక్తి గీతాలు భజన గీతాలు జానపద గేయాలు నృత్యాలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు అధ్యక్షుడు జనరల్





సెక్రెటరీ, రజిత ఆర్కెస్ట్రా కళాబృందాన్ని కళాకారులను అభినందించారు. అదేవిధంగా కళాకారులను శాలువాతో సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయని అని వారు అన్నారు.రజిత ఆర్కెస్ట్రా కళాబృందం లో పల్లె పాటల ప్రవీణ్ కుమార్, పాట మహేష్, రాజశ్రీ, డప్పు స్వామి, నవీన్, గౌతమ్, విజయ్, ప్రదీప్, అశ్విని మమత పాల్గొన్నారు.

## శంభీపూర్‌లో ఘనంగా విజయ దశమి సంబురాలు

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 13:( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో ఈరోజు దసరా సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణఅనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు., ఆలయంలో మరియు జమ్మి చెట్టు దెగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ అందరి ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పండగ సందర్భంగా చిన్ననాటి మిత్రులందరిని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, నాయకులు, పాల్గొన్నారు..









### రెడ్‌క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో ఘనంగా

# బతుకమ్మ వేడుకలు





**ఖైరతాబాద్ే అక్టోబరు 11 (నవభూమిప్రతినిధి)** రెడ్‌క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచే పండుగనే బతుకమ్మ పండుగ గా తెలంగాణ ఆడపడుచులు రాష్ట్రం అంతా సంబరంగా జరుపుకునే వేడుకను గుర్తు చేస్తూ, బంధాలను, అనుబంధాలను, తెలియజేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగనే బతుకమ్మ పండుగగా మన రాష్ట్రంలో జరుపుకుంటారు. ఈ వేడుకలను అశ్వయుజ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై తొమ్మిది రోజులు పాటు సాగి సద్దుల బతుకమ్మ రోజున గౌరమ్మను సాగనంపడంతో ఈ వేడుకలు ముగుస్తాయి. కాబట్టి ఈ వేడుకలకు తెలంగాణలో చాలా ప్రాముఖ్యం ఉంది. అయితే చైర్మన్ భీమ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రకృతిలో లభించే ప్రతి పువ్వు ఏరి కోరి తెచ్చి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారని, అందరు కలిసి సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడి తెలంగాణ సంస్కృతిని, దేశ, విదేశాలకు విస్తరిస్తారని ప్రతి సంవత్సరం ఈ బతుకమ్మ పండుగను జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ ,రాష్ట్ర బ్లడ్ బ్యాంక్ కమిటీ సభ్యులు డాక్టర్ బి విజయభాస్కర్,రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఏవి రావు, వీరమని, వినయ్ కిషోర్, జ్యోతి, ప్రసన్న రాణి, యూత్ రెడ్ క్రాస్ హైదరాబాద్ కన్వీనర్ మణిదీప్, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా సాంస్కృతిక కార్యక్రమాల కన్వీనర్ శిల్పారెడ్డి మరియు ఉప కన్వీనర్ భాగ్యలక్ష్మి, రాష్ట్ర పొలిటికల్ మీడియా చైర్మన్ విడియాల సంజయ్ గుప్తా మరియు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ అడ్వైజరీ కమిటీ సభ్యులు బెజవాడ సుబ్బ లక్ష్మమ్మ, జిల్లా బ్లడ్ బ్యాంక్ కమిటీ సభ్యులు విజయ లక్ష్మి, డా. హరిప్రియ హైదరాబాద్ జిల్లా డివిజనల్ కన్వీనర్ ధర్మతేజ, బండ్లగూడ మండల కన్వీనర్ రాకేష్, శివరాణి ఠాగూర్, రూప, కళావతి మరియు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయ స్టాఫ్ వెంకట్ ,సత్యలక్ష్మి, సత్య నారాయణ, డ్రైవర్ సందీప్, వాచ్ మెన్ గోపాల్, అటెండర్ చంద్రకళ మరియు రెడ్ క్రాస్ వాలంటీర్లు, అభిమానులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.








# మేయర్‌ను కలిసిన నాయకులు,కార్యకర్తలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13: (నవభూమి ప్రతినిధి)** మెయర్ నీలా గోపాల్ రెడ్డి,, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు,యువ నాయకులు,ఇతర ముఖ్యులు తదితరులు.ఈ సందర్భంగా మేయర్ దంపతులు వారికి ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు.





నవభూమి


## బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 13: (నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధి భౌరంపేట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బాలాజీ కేతినేని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో యువకుడి దారుణ హత్య

### తాగిన మైకంలో ఇరువర్గాల ఘర్షణలో హత్యకు గురైనా నదీమ్

### జగద్గిరిగుట్టలో పోలీసుల నిర్లక్ష్యంతో హత్యలు: స్థానికులు విమర్శలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13:(నవభూమి ప్రతినిధి)** జగద్గిగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో నదీమ్ అనే యువకుడు దారుణ హత్య గురయ్యాడు. తాగిన మైకంలో స్నేహితులు అర్ధరాత్రి పరస్పర దాడులకు దిగి రాడుతో నదీమ్ ను హత్య చేసినట్లు స్థానికులు తెలిపారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు నెలల్లో మూడు మర్డర్లు జరగటం విశేషం. ఆకతాయిలు, మందుబాబులు, నిత్యం గొడవలకు దిగుతూ దాడులకు దిగుతూ నేరాలకు పాల్పడుతున్న పోలీసులు చర్యలు తీసుకోవడం లో నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈవరుసఘటనలుజరుగుతున్నాయని మండి పడ్డారు. ఇప్పటికైనా భూ వివాదాల కేసులు, ల్యాండ్ కేసులను పోలీసుల పక్కకు పెట్టి ప్రజలకు సురక్షితమైన, భద్రతతో కూడిన విధులు నిర్వర్తించి నేరాలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిసేవలందించాలని ప్రజలు కోరుతున్నారు.





### నిజాంపేట్ దసరా వేడుకలు

# అమ్మవార్ల ఊరేగింపు

◆ అమ్మవారి చూపు నిజాంపేట్ ప్రజలపై ఉండాలి







**నిజాంపేట్-నవభూమి:** ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి నిజాంపేట్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుని పూజలు ఘనంగా జరిపించడం జరిగింది. అమ్మవారిని అన్ని అవతారాలు రథం ఎక్కించి ఊరేగింపు జరపడం జరిగింది. అనంతరం పలు నిజాంపేట్ లోని ఆలయాలను దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. నిజాంపేట్ ప్రజలందరి పట్ల అమ్మవారి చూపు ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలన్ నరసింహారెడ్డి లీడర్ , కొలన్ భద్రారెడ్డి, పంగా శ్రీనివాసరావు, సత్యం పంతులు మరియు భారీగా భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.













## ఘనంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలను యాచారం మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. తొర్రూరులోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాచారం మండల మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లి జన్మదిన వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా దసరా పండుగ పురస్కరించుకొని పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గజ్జి రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇలాంటి మరెన్నో జన్మ దినోత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వచ్చే జన్మదిన వేడుకలను మంత్రి హోదాలో జరుపుకుంటారని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కాశమల్ల యాదయ్య, బాసాని బుచ్చిరెడ్డి, రెడ్డి సుదీర్ రెడ్డి, గిరమోని రవీందర్, గౌర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (నవభూమి ప్రతినిధి):** దసరా పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిలకు బీఆర్ఎస్ నాయకులు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి కప్పపహాడ్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉడుతల జల్లేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ తడతర నాయకులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ బూడిద బోజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఎరుపుల యాదయ్య, సామల శ్రీనివాస్ రెడ్డి, జంగలి మహేష్, నాయకులు నిట్టు అంజయ్య,అల్లం సత్యనారాయణ, బుట్టి యాదయ్య, యూత్ మండల్ నాయకులు జంగలి శివ, గ్రామ యూత్ అధ్యక్షులు నిట్టు మహేష్, నిట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### తటవర్తి గురుకులం అవధానార్చన..ఆకట్టుకున్న పదమూడేళ్ళ

# వింజమూరి సంకీర్త్ అష్టావధానం

**కుత్బుల్లాపూర్ ,అక్టోబర్ :(నవభూమి ప్రతినిధి)** ఆస్ట్రేలియా కు చెందిన తటవర్తి గురుకులం గురువు అవధానార్చన భారతి బ్రహ్మశ్రీ తటవర్తి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యలో చి. వింజమూరి సంకీర్త్ ప్రథమ అష్టావధానం , శనివారం విజయదశమి రోజున జూమ్ వేదికగా జరిగింది. నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలోని శ్రీ శివ – ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం నుండి పాల్గొన్న ఈ అవధానం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంట కు ప్రారంభమైన ఈ అష్టావధానం సాయంత్రం ఐదు గంటల వరకు అంతర్జాల వేదికగా కొనసాగింది. హైదరాబాద్ అమీర్పేట లో ఉంటూ ఎనిమిదవ తరగతి చదువుతున్న పదమూడేళ్ళ చి. సంకీర్త్ అవధానానికి సంకీర్త్ పద్యగురువు, ఆస్ట్రేలియా లోని తటవర్తి గురుకులం గురువు, అవధాని తటవర్తి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి సంచాలకులుగా వ్యవహరించారు. అవధానం లో "భీముడు జంపె రావణుని భీకర లీల మహోగ్ర తేజుడై" అని బృందావనం రమణ కుమార్ ఇచ్చిన సమస్యకు బాలావధాని "క్షేమము గూర్చగా ధరకి శ్రీయుత రూపము నెత్తె భూతలిన్ ధామముగాను వెల్గు వరదాయకుడై రణధీరయోగియైస్వామిగ లోక రక్షణ కు సంతసమొంద రణాన రాముడే భీముడు జంపె రావణుని భీకర లీల మహోగ్ర తేజుడైఅని చక్కగా పూరించారు బాలావధాని సంకీర్త్. డా. సురేశ్ బాబు దత్తపది అంశంలో "కరి వరి మరి తరి" పదాలు ఇచ్చి అమ్మవారిని వర్ణించమని అడగగా "దేవి శ్రీకరి శాంకరి దివ్యవాణి నీదు సేవను తరియించి విత్యముగను లోకమును గావ రిపులను రూపుమాపి కావుమమ్మ ధరన్ మరి కరుణ జూపి అంటూ పూరించాడు. కృష్ణవంశీ పాలకొల్లు వర్ణన అంశంలో ఉయ్యాల సేవ వర్ణన అడుగగా "వెంకటాచలమని వేంకటేశుని గొల్చి , ఊయలూపుచుండ హాయిగాను, భక్తులకు వరముగ భవ్య స్వరూపమై, వెలసినట్టి దేవ వినయ నుతులు" అంటూ చక్కగా వర్ణించారు. అష్టావధాని డా. బోరెల్లి హర్ష నిషిద్ధాక్షరి అంశం సరస్వతీ




వర్ణన చక్కగా సాగింది, శ్రీశాబ్దీ వాగ్భావా, ఈశామణి నీల వేద్యవే కవి నవధీ, శ్రీశారద నినుగొల్తును, దేశమ్మున విద్యనొసగి దీవెనలిడుమా అంటూ నిషిద్ధాలను అధికమించి ఎంతో అనుభవమున్న అవధానిగా చక్కని పద్యాన్ని పూరించి అందరి అభినందనలు చూరగొన్నాడు. న్యస్తాక్షరి లో డా. వేంకట సీతారామ దీక్షితులు ఒకటవ పాదంలో మొదటి అక్షరం శ, 2వ పాదంలో 2వ అక్షరం మ, 3వ పాదంలో 11వ అక్షరం సా, 4వ పాదంలో 19వ అక్షరం పా వచ్చే విధంగా దుర్గాపూజ ను వర్ణించమని అడుగగా "శమియగు నీ స్వరూపము సుశక్తినొసంగగ దివ్య మాతవై గమనము దెల్పుచున్ సుమతి కామితదాయిని సింహవాహిని సమత వహించుదేవతగ సారమునిచ్చుచు మమ్ముగావవేమమతయె పొంగగా ధరణు మానితమూర్తి ముదంబు పాడెనే అంటూ పూరించాడమే కాకుండా ధారతో కూడిన ధారణ చేసి అందరి మనసులను ఆకట్టుకున్నాడు.

వీటితో పాటు పాలూరి వెంకటరాజు అడిగిన ఆశు వు, కుమారి ఆరేటి నిత్యశ్రీ, చి. ముక్తేశ్వర్ ఆరేటి లు ఇచ్చిన చిత్రాలకు పద్యం చెప్పడంతో పాటు మద్యమద్యలో అవధాని ఏకాగ్రతకు భంగం కలిగించేలా డా. రాయవరం రఘునందన్



అప్రస్తుత ప్రసంగం లో పలు ప్రశ్నలు సంధించారు.

ఈ సందర్భంగా జూమ్ ద్వారా శతావధాని ఆముదాల మురళి, నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్, సురేంద్ర నాథ్, ఉషా శ్రీధర్ యు. ఎస్. వడుగురు మూర్తి ప్రభృతులు పాల్గొని అవధాని కి అభినంధన పూర్వక ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరి సంకీర్త్ తాతయ్య నానమ్మ లు వింజమూరి నర్సింహమూర్తి, హేమలత, తల్లిదండ్రులు తేజు, భార్గవ్ లతో పాటు కుటుంబ సభ్యులు వింజమూరి రామన్న, కృష్ణమూర్తి, నాగన్న, కిరణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### ◆ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (నవభూమి ప్రతినిధి):** నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు ముఖ్యమంత్రి సహాయనిది వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ యాచారం మండల అధ్యక్షులు మస్కు నరసింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ లు అన్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు పొందేందుకు సీఎంఆర్ఎఫ్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి సహకారం అంది విధంగా చొరవ తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముచ్చర్ల సంపత్, మాజీ సర్పంచ్ బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కానమోని నరేందర్, యువజన నాయకులు కందుకూరి యాదగిరి, మొరుగు కిరణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



